Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
hmda
GHMC
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamjal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
సోమవారం 23 సెప్టెంబర్ - 2024

# కుమార్తెల కోరిక నెరవేర్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి వై. చంద్రచూడ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి** కుమార్తెల కోరిక మేరకు తను విధులు నిర్వహిస్తున్న సుప్రీంకోర్టుకు ఇద్దరు కుమార్తెలు మహి, ప్రియాంకలు తమతండ్రి పనిచేసే ప్రదేశానికి వెళ్లాలని కోరుకున్నారు. తన కుమార్తెల కోరికలను నెరవేర్చడానికి, అతను వారిని తనపనిప్రదేశం, సుప్రీంకోర్టుకు తీసుకెళ్లాడు. ఇద్దరు కుమార్తెలు తమ తండ్రి పనిచేసే ప్రదేశాన్ని సందర్శించి ఆనందంలో మునిగిపోయారు. వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. వారితండ్రి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులైన డి వై. చంద్రచూడ్, తల్లి శ్రీమతి కల్పనా చంద్రచూడ్ ఇద్దరు కుమార్తెలు చక్రాలకుర్చీలో కూర్చున్నారు. సుప్రీంకోర్టు కాంప్లెక్స్‌లో తీసిన చిత్రం. మహి, ప్రియాంక ఇద్దరూ భిన్నాభిప్రాయాలు గల వ్యక్తులు. వీల్ చైర్ లేకుండా నడవలేరు. అంతేకాకుండా, ఇద్దరూ చంద్రచూడ్ దంపతులకు దత్తపుత్రికలు.జీవనంలో నిరాడంబరత్వం, ఆచరణలో గొప్పతనం, దివ్యాంగులను చేరదీయడం, వారిని తమ కుటుంబ సభ్యులుగా చేసుకోవడం అత్యున్నత, అభ్యుదయభావాలు గల వ్యక్తులకు మాత్రమే సాధ్యం. గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తి దంపతులకు వందనం.ఇద్దరు మానసిక వికలాంగులైన బాలికలను దత్తత తీసుకొని, వారికి కొత్తజీవితాన్ని ప్రసాదించి, దివ్యాంగులకు పునరావాసం కల్పించడంలో దేశంలోనే నూతన ఒరవడికి శ్రీకారంచుట్టిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వైవి. చంద్రచూడ్.ఈ దేశానికి నిజమైన హీరో, ఆదర్శ అత్యున్నత సర్వోన్నతాధికారి.

# డిస్టిక్ కో ఆర్డినేటర్ ఫర్ లయన్ ఇమేజ్ అవార్డు అందుకున్న కె.వి రమేష్ రాజు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320C డిస్ట్రిక్ట్ అవార్డ్స్ కార్యక్రమంలో, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నుండి లయన్ కె.వి రమేష్ రాజు (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ లయన్ ఇమేజ్ ) అవార్డును ఆదివారం అందుకోవడం జరిగింది. 2023-24 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ తరపున సేవ కార్యక్రమాలకు అభినందించి అవార్డు ఇవ్వడం జరిగింది. ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ జి. బాబు రావు, లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె. హరీష్ రెడ్డి చేతుల మీదుగా లయన్ కె.వి. రమేష్ రాజు అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్ట్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహనరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వి. కృష్ణ ప్రసాద్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు, వివిధ లయన్స్ క్లబ్స్ నుండి వచ్చిన లయన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిపై హైడ్రా ఫోకస్..
# అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**కూకట్‌పల్లి / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** హైదరాబాద్‌లోకి కూకట్‌పల్లిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో కూకట్‌పల్లిలో చెరువులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తోంది.

**పోలీసుల భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు జరుగుతున్నాయి.**

కూకట్‌పల్లిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. నల్లచెరువును ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తోంది. నల్లచెరువు విస్తీర్ణం 27 ఎకరాలు ఉండగా.. 14 ఎకరాలు ఆక్రమణకు గురైనట్టు అధికారులు గుర్తించారు. నల్లచెరువుపై సర్వే చేశారు. ఇందులో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో 7 ఎకరాలు ఆక్రమణకు గురైంది. బఫర్‌జోన్‌లోని 4 ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్టుమెంట్లు నిర్మించారు. ఎఫ్‌టీఎల్‌లోని 3 ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నాయి.నివాసం ఉన్న భవనాలను మినహాయించి చెరువు ఆక్రమించి నిర్మించిన 16 షెడ్ల యజమానులకు నోటీసులు జారీ చేసింది. అనంతరం, ఆదివారం తెల్లవారుజామునే హైడ్రా అధికారులు, పోలీసులు కూకట్‌పల్లి చేరుకున్నారు. చెరువు పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేతల కార్యక్రమం జరుగుతోంది. అలాగే, అమీన్‌పూర్ పరిధిలోనూ హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేస్తోంది.

# అక్రమంగా స్టెరాయిడ్స్ అమ్మకం



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** శారీరక సౌష్టవం, కండలు పెంచాలనుకునే వారి బలహీనతను ఆసరాగా చేసుకుని స్టెరాయిడ్స్ అమ్ముతున్న రాకేశ్ డిస్ట్రిబ్యూటర్స్ పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు చర్యలు చేపట్టారు.రూ.2 లక్షల విలువైన 22 రకాల స్టెరాయిడ్స్‌ను స్వాధీనం చేసుకుని, సంస్థను సీజ్ చేసినట్లు డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోఠిలోని ఈసామియా బజార్‌లో రాకేశ్ కనోడియా నిర్వహిస్తున్న రాకేశ్ డిస్ట్రిబ్యూటర్స్‌లో అక్రమంగా స్టెరాయిడ్స్ విక్రయి స్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 18, 19 తేదీల్లో సోదాలు చేసినట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న స్టెరాయిడ్స్‌ను పరీక్షల కోసం పంపామన్నారు.అనుమతి లేకుండానే మందుల దుకాణం..మియాపూర్‌లోని శ్రీకాంత్ న్యూరోసెంటర్‌లో లెసెన్స్ లేని మందుల దుకాణాన్ని సీజ్ చేశారు. లైసెన్స్ లేకుండానే మందుల దుకాణాన్ని నిర్వహిస్తున్నట్టు సోదాల్లో భాగంగా గుర్తించామని కమలాసన్‌రెడ్డి వెల్లడించారు.

## ఇబ్రహీంపట్నం, మున్సిపల్ లో అంబేద్కర్ 3వ శాఖ మహాసభ





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో అంబేద్కర్ శాఖ 3 వ మహా సభ ఆదివారం వైట్ గోల్డ్ కంపెనీ దగ్గర వెంకటేశ్వరా వెంచర్ లో ఈ మహా సభ జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అధితులు సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బోడ. సామెల్ హాజరై జండా ఆవిష్కరణ చేసి ఈ శాఖ మహా సభను జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన శాఖ కార్యదర్శి గా మల్లెల దశరథ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహా సభలో గత కార్యక్రమాలపై పైన చర్చించి భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా నూతన కార్య దర్శి మల్లెల దశరథ మాట్లాడుతు మా శాఖ పరిదిలో పెదప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పెద ప్రజాలకు న్యాయం జరిగేవిదంగా ప్రభుత్వల పై పోరాటం చేస్తాం అన్నారు. నిరంతరం ప్రజలల్లో ఉండి ప్రజా సమస్య పై పోరాటాలు నిర్వహిస్తానని అన్నారు. పార్టీని బలోపేతం చెయ్యడానికి నా శక్తి ఉన్నంత వరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్య దర్శి చింత పట్ల ఎల్లేశ, మున్సిపల్ కమిటి సభ్యులు, ఎర్పుల వీరేషం,యెలామోని స్వప్న, షేఫీ ఉన్నిస్సా చెనమోని శంకర్, నూతన కమిటీ సభ్యులు. మల్లెల దశరథ ,డోంకి నర్సింహా, ఎండి. శుకూర్, ఎండి. సయ్యేఫ్, సిహెచ్ .ప్రదీప్, కె. బంటి, సిహెచ్ ప్రమోద్. తదితరులు పాల్గొన్నారు.

# యాచారం జంగయ్య మృతి బాధాకరం

## - జంగయ్య పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యుల పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



యాచారం జంగయ్య

**చింతపల్లి, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** అకాలం వర్షం కారణంగా పిడుగుపాటుకు మృతి చెందిన యాచారం జంగయ్య మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం జంగయ్య మృతి పట్ల ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేశారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని వారన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, ఎరుకలి వెంకటయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులున్నారు.

## ఆంజనేయ సన్నిధాన నిర్మాణానికి తన వంతు కృషి

### - బోరు వేయించి మోటర్ బిగించిన హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు ఏకుల రవి





**చింతపల్లి, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలంలోని వై.పి వెంచర్ లో ఆంజనేయ సన్నిధాన నిర్మాణం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు ఏకుల రవి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి సన్నిధానం నిర్మాణం కోసం తన వంతుగా ఏకుల జ్యోతి రవి దంపతుల చేతుల మీదుగా ఆదివారం నాడు బోరు మోటరు ఏర్పాటు చేసి ఫిట్టింగ్ చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నా వంతు దేవాలయ ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ శక్తి జాగరణ అధ్యక్షుడు కడారి రవి, అయ్యప్ప గురు స్వామి చిన్నమొని రాములు, గొడుగు శ్వేత శ్రీనివాస్ యాదవ్, ఏరుకొండ సైదులు, సిద్ధగోని సతీష్, బొడ్డు రామాంజనేయులు, మర్ల కొండలు, చీమల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్కై బ్లూఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

### - నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏసిపి కెవిపి రాజు

### - ఘనంగా గణనాథుని శోభయాత్ర



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో స్కై బ్లూఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమర్జనం కార్యక్రమాన్ని ప్రారంభించి న ఏసీపీ కె వి పి రాజు,సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సత్యనారాయణ, సబ్-ఇన్స్పెక్టర్ రామకృష్ణ, నియోజవర్గ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ, జిల్లానాయకులు చెరుకూరి మహేందర్, బి ఆర్ ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు, స్కై బ్లూ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షులు కేదాస్ సంతోష్, నూకల అశోక్, మహేష్ చారి,తిరుమలేష్,వెంకటేష్, కాసోజీదయచారి,సూరమో ని నాగేష్,జె.అశోక్, ముదిగొండ నర్సింహ్మా, సోప్పరి కరుణాకర్, నాస వెంకటేష్ తదితరులు పాలొగొన్నారు.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా నియమితులైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డికి, వైస్ చైర్మన్ భాస్కర్ చారికి మంకాల కరుణాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

# లక్ష్మి గార్డెన్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక' అధ్యక్షులుగా కోట్ల భాస్కర్ రావు,



తుర్కయంజాల్, సెప్టెంబర్ 22( శాసనసభ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు పరిధిలోని లక్ష్మి గార్డెన్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ఆదివారం ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కోట్ల భాస్కర్ రావు,గౌరవ అధ్యక్షులుగా కందాల నరేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా రాజవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంకట రెడ్డి నియమితులయ్యారు. ముఖ్య సలహాదారులుగా ఎ. రాంరెడ్డి, సబావత్ శ్రీకాంత్ నాయక్, మల్లేశం, వి. యాదగిరి, జి. జంగారెడ్డి, ఆదాల రాములు, శివశంకర్ గౌడ్, జంగయ్య తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

# కల్వకుర్తిలో సగర సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కరపత్రం విడుదల

**- జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనర్ మోదల ఆంజనేయులు సగర, కో కన్వీనర్ పడకంటి రాజు సగర**



హైదరాబాద్, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా సగర సంగం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గంలో సగర సంగం ముఖ్య నాయకులతో ఎన్నికల ప్రచార కమిటీ నాయకులు సమావేశమై చర్చించడం జరిగింది. జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనర్ మోదల ఆంజనేయులు సగర కో కన్వీనర్ పడకంటి రాజు సగరలు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో ఎన్నికల విషయమై చర్చించారు. అన్ని మండలాలు గ్రామాలలో ఉన్న ముఖ్య నాయకులతో ఈనెల 25వ తేదీన మంగళవారం కల్వకుర్తి సగర సంగం భవనంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమయత సమావేశానికి అన్ని గ్రామాల కమిటీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులతో పాటు ముఖ్య నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర సగర సంయుక్త కార్యదర్శి పడకండి వివేకానంద సగర, జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు వావిలాల భీమయ్య సగర, కల్వకుర్తి సగర యువజన సంఘ కార్యదర్శి వావిలాల హరికృష్ణ సగర లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల ప్రచార కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది.

# రాష్ట్ర సగరమహిళా సంఘం ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై వచ్చేనెల 6న బతుకమ్మ సంబురాలు









హైదరాబాద్, సెప్టెంబర్ 22 శాసనసభ ప్రతినిధి : తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఘనంగా నిర్వహించాలని మహిళా సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానం చేసింది. ఆదివారం గచ్చిబౌలిలోని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర మహిళా సంఘం కార్యవర్గ సమావేశంలో బతుకమ్మ వేడుకల నిర్వహణపై చర్చించారు. మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల ప్రవంతి సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరై మార్గ నిర్దేశం చేశారు. వచ్చే నెల 6వ తేదీ ఆదివారం రోజు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా సంఘాల నాయకురాళ్లతో పాటు హైదరాబాదులో ఉన్న ప్రధాన ప్రాంతీయ సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలను ఈ ఉత్సవాలలో భాగస్వాములను చేయాలని రాష్ట్ర మహిళా సంఘం నిర్ణయం తీసుకుంది. సగర బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర మహిళా మంత్రులు శ్రీమతి సీతక్క, శ్రీమతి కొండ సురేఖ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి లను ఆహ్వానించాలని రాష్ట్ర సగర మహిళా సంఘం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో తెలంగాణ సగర రాష్ట్ర మహిళా సంఘం గౌరవ సలహాదారులు అమృత సగర, రాష్ట్ర కోశాధికారి సూర జయమ్మ సగర, ఉపాధ్యక్షురాలు జ్యోతి సగర, సంయుక్త కార్యదర్శిలు పిండి గద్ద హేమలత సగర, గాయత్రి సగర, కార్యనిర్వాహక కార్యదర్శి కొకుంట్ల లక్ష్మీ సగర, భాగ్యలక్ష్మి సగర, మూసాపేట సగర మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ సగర, అంజయ్య నగర్ అధ్యక్షురాలు మంజుల సగర, ఫిలింనగర్ సంఘం నాయకురాలు స్వప్న సగర తదితరులు హాజరయ్యారు.

# విరాట్ విశ్వకర్మ భగవానుడి మహా హోమంలో పాల్గొన్న అందాల శ్రీరాములు





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి ని పురస్కరించుకొని ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహా హోమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం సభ్యులు శ్రీరాములును ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ భగవానుడు పేరుగాంచారని, దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలు చేశారన్నారు. సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. కావున కులాలకు అతీతంగా హిందువులందరూ విశ్వకర్మ తత్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగాలని పులిపినిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, విశ్వకర్మ సంఘం సభ్యులు కుమార స్వామి, బిజెపి, బీజేవైఎం నాయకులు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండలం బంజారా సేవా సంఘం అధ్యక్షులుగా రమావత్ లాలు నాయక్.



కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 22 శాసనసభ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున స్థానిక మార్కెట్ యార్డ్ లో బంజారా గిరిజనసంఘం ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం ఎస్టీ సెల్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి నేనావత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలం బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులుగా ఉమ్మడి చెన్నారం మాజీ ఎంపిటిసి రామావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ సురేష్ నాయక్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని గిరిజన నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని, అందరినీ కలుపుకొని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధికి చెందిన రాష్ట్ర స్థాయి గిరిజన ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు తెలంగాణ కోసం....

## నేడు తెలంగాణ ఉద్యమకారులు,కళాకారుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న కొంతం యాదిరెడ్డి

**- 250 గజాల స్థలంతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలి..**



**హైదరాబాద్, సెప్టెంబర్ 22(శాసన సభ ):** నాడు తెలంగాణ కోసం నేడు తెలంగాణ ఉద్యమకారుల కోసం కళాకారుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న కొంతం యాదిరెడ్డి వినతిని ఢిల్లీ లెవెల్ లో ప్రధానమంత్రి కార్యాలయం లో , ఏ.ఐ.సి.సికార్యాలయం లో ప్రధాన కార్యదర్శి అంజాద్ దృష్టికి తీసుకెళ్లిన ఏ. ఐ. బి. యస్ యస్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లో కవులు కళ కారులు మేధావులు ఎందరో తమవంతుగా తెలంగాణ తల్లి సేవలో తమ వంతు విశేషా కృషి చేశారని కానీ అలాంటి నిరుపేద కళ కారులకు అమరుల కుటుంబాలకు, ఉద్యమకారులను ఎవ్వరు పట్టించుకునే వారు లేక తీవ్రమైన నిరుపేదరికమును అనుభవిస్తూ జీవనం సాగిస్తున్నారని , అలాగే కళాకారుడు, ఉద్యమకారుడు కొంతం యాదిరెడ్డి రంగారెడ్డి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా ఉద్యమకారుల కోసం వారికి ఇచ్చిన హామీ కోసం నిరంతరం పోరాడుతున్నాడు.అలాంటి కుటుంబాలను గుర్తించి 250గజాల ఇంటి ప్లాట్ తో కూడిన గృహములను ఇవ్వాలన్నారు.పేదరికమును నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా గాని లేదా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధుల ద్వారా గాని ఆదుకోవాలనికోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో దేదావత్ వెంకన్న, న్యూ ఢిల్లీ గిరిజన నాయకులు పాల్గొన్నారు


కొంతం యాద్ రెడ్డి

# లడ్డు కైవసం చేసుకున్న అక్కి కుటుంబ సభ్యులు

- గంగమ్మ వోడికి బొజ్జ గణపయ్య
- ఘనంగా నవరాత్రులు నిర్వహించిన కమిటీ సభ్యులు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహింపట్నం కేంద్రంలో ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం వద్ద గణనాథుని లడ్డూ భారీ ధర పలికింది. ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో గణనాథుని లడ్డూ వేలం పాటలో అక్కి కుటుంబ సభ్యులు, అక్కి మేనక అశోక్,అక్కి రాజేష్ లు 76,116 వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా లడ్డూ వేలం పాటలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున ఉన్నాయి. లడ్డు కైవసం చేసుకున్న వారి కుటుంబానికి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.సందర్భంగా అశోక్ మాట్లాడుతూ లడ్డూను కైవసం చేసుకున్నందుకు కుటుంబసభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గణనాథుని లడ్డూను కైవసం చేసుకోవడం గణనాథుడి కృపగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుని ఊరేగింపు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## - నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్





**చింతపల్లి, సెప్టెంబర్ 22 శాసనసభ ప్రతినిధి :** యువత, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాదకద్రవ్యాలకు వవిద్యార్థులు యువత దూరంగా ఉండాలని నాంపల్లి సిఐ నవీన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం గౌడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ ( మాల్) జెడ్ పి హెచ్ ఎస్ లో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ప్రణాళికతో ముందుకెళ్లలన్నారు. నవ సమాజ స్థాపన కోసం విద్యార్థులు యువత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అధ్యాపకులు సీఐ నవీన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేల్లం పాండురంగారావు, గోడుకొండ్ల పంచాయతీ కార్యదర్శి జేరుపుల పద్మ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం ఎండి .అన్వర్, గోపాల్, ప్రవీణ్ శర్మ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఫారం వర్క్ ను పరిశీలించిన ఉన్నతాధికారులు







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మండలం రాయపోరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పారం వర్క్బ ను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి టికె అనిల్ కుమార్, తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, అనిత రామచందర్ తో కలిసి పరిశీలించడం జరిగింది. పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో సక్రమంగా పనులు అందుతున్నాయా చేసిన పనులకి వేతనములు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.కూలీలు నిరంతరం పనులు కొనసాగుతున్నాయని సరైన టైంలో వేతనములు చెల్లింపులు జరుగుతున్నాయని వివరించారు. అదేవిధంగా పని ప్రదేశంలో మంచినీరు నీడ సదుపాయం కల్పిస్తున్నారని తెలియజేశారు. రోజువారి కూలీల హాజరు నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టం ద్వారా ఏ విధంగా అటెండెన్స్ తీసుకుంటున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగినది. జిల్లాలో మరియు రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పటిష్టంగా అమలు జరుగుతున్న విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా రాయపోల్ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటి మాకే నామ్ పర్ ఏక్ పేడ్ అమ్మ పేరు పేరు మీద ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,స్పెషల్ కమిషనర్ షఫీ హులా,జాయింట్ కమిషనర్ నరసింహులు,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఏపీడి సక్రియ నాయక్, ఏపీడి చరణ్ గౌతమ్, సి ఆర్ డి ప్రోగ్రాం ఆఫీసర్స్ మురళి,కృష్ణమూర్తి,అంబేద్ ఖాన్,ఎంపీడీవో వెంకటమ్మ,ఏ పీ ఓ బి తిరుపతి చారి, ఈసీ రవికుమార్, టి ఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అలివేలు,ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి పాల్గొనడం జరిగింది.